ఆకాశవాణి :: హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 12.08.2024 మధ్యహ్నాం 1-10 గంటలు

ముఖ్యాంశాలు

1. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సంస్థలతో 31 వేల 532 కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.
2. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇళ్ల పై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.
3. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి గడ్డుకాలం వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు.
4. రాబోయే రెండు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ హైదరాబాద్ వాతావరణ కేంద్ర ఎల్లో అలర్టు జారీ చేసింది.

--------

CM – Seoul visit

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని దక్షిణ కొరియాలోని సియోల్ చేరుకున్నారు. అక్కడ వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతున్నారు. ఇందులో భాగంగా ఆయన ఎల్‌జీ గ్రూప్ ఛైర్మన్‌తో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన, బ్యాటరీల ఉత్పత్తిలో పెట్టుబడులపై చర్చించారు. త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు ఎల్‌జీ గ్రూప్ బృందం అంగీకరించింది. మరోవైపు ఎనిమిది రోజుల పాటు అమెరికాలో ముఖ్యమంత్రి జరిపిన పర్యటన విజయవంతమైందని తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశాల ఫలితంగా.. 19

కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో 31 వేల 532 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు 50కి పైగా వాణిజ్య సంస్థలతో సమావేశమైందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, విద్యుత్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు పెట్టే దిశగా పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయని తెలిపింది.

(PN)

Bandi sanjay

జాతీయ జెండా మన ఆత్మ గౌరవ ప్రతీక అని  కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగవవేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని  తెలంగాణ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ ని కేంద్ర మంత్రి ప్రారంభించి ర్యాలీ లొ పాల్గొన్నారు. అంతకు ముందు బండి సంజయ్ మీడియా తో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా  హర్  ఘూర్ తిరంగా  జెండా కార్యక్రమం  బీజేపీ యువమోర్చ నిర్వహిస్తుందన్నారు. దేశ స్వాతంత్ర్య చరిత్రను కాంగ్రెస్ పార్టీ  తెరమరుగు చేసిందన్నారు. జమ్మూ కాశ్మీర్ లో బీజేపీ ప్రభుత్వం370 ఆర్టికల్ రద్దు చేసిందని గుర్తు చేశారు. స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

(PTC)

KTR

కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి గడ్డుకాలం వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు  అన్నారు. ఏడాది కాలంలోనే రాష్ట్రంలో 15 లక్షల 30 వేల  ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గిందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు భరోసా లేనందునే సాగు విస్తీర్ణం తగ్గుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం  రాజకీయాలు తప్ప  రైతులకు  సకాలంలో  సాగు నీళ్లిచ్చే

ఆలోచన చేయడం లేదన్నారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అన్నదాతలది అత్యంత దయనీయ పరిస్థితి అంటూ ఎక్స్ వేదిగా కేటీఆర్ ట్వీట్ చేశారు.

(MSL)

Utham kumar reddy

నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు చేపట్టిన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు, ఎస్ ఎల్ బి సి సొరంగం పనులను పూర్తి చేస్తామని  నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. అడవిదేవులపల్లి మండలం లో నిర్మిస్తున్న దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం పై మంత్రి సంబంధిత అధికారులతో నిన్న సమీక్షించారు. అనంతరం  డిండి ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించారు.   ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి  సొరంగ మార్గం పూర్తి చేయడానికి 460 కోట్ల రూపాయలతో రివైజ్డ్ ఎస్టిమేషన్స్ సిద్ధం చేశామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. అంబాభవాని, కంబాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను  త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

(PTC)

సుంకిశాల:

సుంకిశాల ప్రాజెక్ట్ కు ప్రహరీ గోడ కూలిన ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని BRS కార్యనిర్వాహక అధ్యక్షులు K తారక రామారావు డిమాండు చేశారు. ప్రమాదం జరిగి 10 రోజులు గడిచినప్పటికీ ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రమాదానికి కాంట్రాక్ట్ సంస్థ కారణమైతే ఆ సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టి ప్రమాదంపై న్యాయ విచారణకు ఆదేశించాలని డిమాండు చేశారు. ఈ విషయమై కాంగ్రెసు నాయకులు రాహుల్ గాంధీ జవాబు చెప్పాలని కోరారు. ప్రమాదం జరిగి 10 రోజులైన కాంట్రాక్ట్ సంస్థ మేఘా ఇంజినీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తున్నట్లు ఆరోపించారు.

(MSL)

Vemulawada

శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్జిత సేవలను రద్దు చేసి, స్వామివారికి మహాన్యాస పూర్వ ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు అభిషేకాలు, కుంకుమార్చన, శివకళ్యాణం, చండీయాగం వంటి పూజలు జరిపించుకుంటున్నారు.

(PTC)

PM - World Elephant Day

దేశంలో ఏనుగులు వృద్ధి చెందడానికి అనుకూలమైన ఆవాసాలను ఏర్పాటు చేయడానికి నిబద్ధతతో ప్రయత్నిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. దేశ సంస్కృతి, చరిత్రలో ఏనుగులు భాగంగా ఉన్నాయన్నారు. ఈ రోజు ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా వాటి సంరక్షణకు కృషి చేస్తున్న సంస్థలు, వ్యక్తులకు సామాజిక వేధిక ఎక్స్ లో ప్రధానమంత్రి అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏనుగుల సంఖ్య పెరుగుతూ ఉండటం సంతోషకరమన్నారు. కాగా దేశంలో 30 వేలకు పైగా ఏనుగులు ఉన్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు.

( Desk)

Nagarjunasagar

నాగార్జున సాగర్ వద్ద వరద ఉధృతి తగ్గుతోంది. ఎగువ నుంచి కేవలం 50వేల క్యూసెక్కుల వరద నీరు మాత్రమే వస్తుండటం తో ప్రాజెక్టు 10క్రస్ట్ గేట్లను ఎత్తి కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలం కు కూడా జూరాల, సుంకేసుల జలాశయాల నుండి లక్ష 47వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా... 3గేట్లను ఎత్తడంతో పాటుగా విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

(PTC)

Narayanapeta -Scheduled Sound Byte

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లాలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, ఏకరూప దుస్తువులను పంపిణీ చేస్తున్నాను. ,తద్వారా పేద తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గుతుందని నారాయణపేట జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘని ఆకాశవాణి కి వివరించారు.

సౌండ్ బైట్ : అబ్దుల్ ఘని,జిల్లా విద్యా శాఖ అధికారి,నారాయణపేట

- పిటిసి, నారాయణ్ పేట

Quit India movement

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ స్టేట్ లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంపై ప్రత్యేక కథనం.....

మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ స్టేట్ లో క్విట్ ఇండియా ఉద్యమం పెద్ద ఎత్తున సాగింది. ఉద్యమంలో పాల్గొన్నవారు ఆనాటి నిజాం ప్రభుత్వం నుండి తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. తెలంగాణ లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో ఎ. ఎస్. రాజలింగం కీలక భూమిక పోషించిన వారిలో ఒకరుగా నిర్బంధాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. హయగ్రీవాచారి, భూపతి కృష్ణమూర్తితో సహా మరికొంతమంది యువకులను సమీకరించి రాజలింగం క్విట్ ఇండియా ఉద్యమాన్ని వరంగల్ లో ప్రారంభించారు. ఈ ఉద్యమంలో కొమరగిరి నారాయణరావు, చంద్రమౌళి, రంగనాయకులు, నరసింహారావు, గొడిశాల కొమరయ్య గౌడ్, బత్తిని రామస్వామి గౌడ్ మొదలైనవారు పాల్గొన్నారు. ఉద్యమం ఊపందుకున్న కాలంలో హైదరాబాద్ గోడలపై క్విట్ ఇండియా నినాదాలు, చెట్లపై కాంగ్రెస్ పతాకాలు కనిపించేవి. విక్టోరియా గ్రౌండ్ లో నిర్వహించిన సభలో పౌర హక్కులకు సంబంధించి పలు తీర్మానాలు చేశారు. క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా జరిగిన సత్యాగ్రహోద్యమంలో కాళోజీ నారాయణరావు, పద్మజా నాయుడు, కోదాటి నారాయణరావు, ఎం.ఎస్. రాజలింగం, ప్రేమ్ రాజ్

యాదవ్, కొమరగిరి నారాయణ రావు మొదలైనవారు పాల్గొని అరెస్టయ్యారు. 1947, మే 7న అఖిల భారత సోషలిస్టు పార్టీ కార్యదర్శి జయప్రకాశ్ నారాయణ హైదరాబాద్ లో బహిరంగ సభలో ప్రసంగిస్తూ హైదరాబాద్ రాజ్యాన్ని భారత దేశంలో విలీనం చేయాలని నిజాంకు విజ్ఞప్తి చేశాడు.

- డెస్క్

Rain Alert

తెలంగాణలో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో ఈ రోజు తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై, సాయంత్రం తర్వాత మరో సారి జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని కుమ్రంభీం, మహబూబాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి, మహబూబ్‌నగర్, మంచిర్యాల, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయని తెలియచేసింది.(PN)

Kavita

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన పిటీషన్ పై విచారణ ఈ నెల 20కి వాయిదా పడింది. బెయిల్ పిటీషన్ పై ఆమె తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గత ఐదు నెలలుగా ఆమె జైలులో ఉన్నారని, మధ్యంతర బెయిల్ కు అర్హురాలని కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం కౌంటర్లు దాఖలు చేయాలని సీబీఐ, ఈడీలకు నోటీసులు జారీ చేసింది.

(Desk)